रजिस्ट्री सं डी–२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి-221

Price: Rs. 5.00 Paise.
మూల్యము: రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ
भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | सोमवार | २८ सितंबर, १९९२ | ६ अश्विन, १९१४ शक | खंड ७ |
| No. 1 | New Delhi | Monday | 28th September, 1992 | 6th Aswin, 1914 Saka | Vol. 7 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 28వ సెప్టెంబరు, 1992 | 6 ఆశ్వయుజ, 1914 శక | సంపుటము 7 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 16th December, 1991/21st Agrahayan, 1913 Saka

The translations in Telugu of the following, namely:-

(1) The Official Secrets Act, 1923 (Act 19 of 1923)
(2) The Special Marriage Act, 1954 (Act 43 of 1954)
(3) The Essential Commodities Act, 1955 (Act 10 of 1955)
(4) The Essential Commodities (Special Provisions) Act, 1981 (Act 18 of 1981); and
(5) The Prevention of Corruption Act, 1988 (Act 49 of 1988) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## [శాసన నిర్మాణ విభాగము]

న్యూఢిల్లీ, 16 డిసెంబరు, 1991/21 అగ్రహాయన 1913 శక.

ఈ క్రింది చట్టములు అనగా:-

(1) ది అఫిషియల్ సీక్రెట్స్ యాక్టు, 1923 (1923 లోని 19వ చట్టము).
(2) ది స్పెషల్ మ్యారేజ్ యాక్టు, 1954 (1954 లోని 43వ చట్టము).
(3) ది ఎస్సెన్‌షియల్ కమాడిటీస్ యాక్టు, 1955 (1955 లోని 10వ చట్టము).
(4) ది ఎస్సెన్‌షియల్ కమాడిటీస్ (స్పెషల్ ప్రావిజన్స్) యాక్టు, 1981 (1981 లోని 18వ చట్టము); మరియు
(5) ది ప్రివెన్షన్ అఫ్ కరప్షన్ యాక్టు, 1988 (1988 లోని 49వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములు రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములు ఆ చట్టములకు ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ఆవశ్యక వస్తువుల చట్టము, 1955.

(1955 లోని 10వ చట్టము)

(1 ఏప్రిలు, 1955)

జనసామాన్య హితముకొరకై, కొన్ని వస్తువుల ఉత్పాదనను, సరఫరాను మరియు
పంపిణీని వాటి వ్యాపార వాణిజ్యములను అదుపుచేయుట కొరకు
నిబంధనలు చేయుటకైన చట్టము.

భారత గణరాజ్యముయొక్క ఆరవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయనైనది:-

1. (1) ఈ చట్టమును ఆవశ్యక వస్తువుల చట్టము, 1955 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు విస్తరణ.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

2. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(iఏ) "కలెక్టరు" అను పదపరిధిలో అదనపు కలెక్టరు, మరియు ఈ చట్టము క్రింద కలెక్టరుయొక్క కృత్యములను నిర్వర్తించుటకును, అధికారములను వినియోగించుటకును కలెక్టరు ప్రాధికారమొసగినట్టి, సబ్-డివిజనలు అధికారి కంటె తక్కువకాని హోదాగల ఇతర అధికారి చేరియుండును.

(ఏ) "ఆవశ్యక వస్తువు" అనగా ఈ క్రింది వస్తు వర్గములోనిదేదైనను అని అర్థము:-

(i) గానుగపిండి మరియు ఇతర సారకృతములతో సహా పశుగ్రాసము;

(ii) కోకు మరియు దాని ఇతర వ్యుత్పత్తులతో సహా, బొగ్గు;

(iii) మోటారు బండ్ల సంఘటక భాగములు మరియు ఉపసాధనములు;

(iv) నూలు మరియు ఉన్ని బట్టలు;

(ivఏ) ఓషధులు.

విశదీకరణము:- ఈ ఉప ఖండములో "ఓషధి" అను పదము ఓషధులు మరియు సౌందర్య సాధన సామగ్రి చట్టము, 1940 యొక్క 3వ పరిచ్ఛేదపు ఖండము (బి)లో 1940లో 23.
దానికి ఒసగిన అర్థమునే కలిగియుండును;

(v) వంటనూనె గింజలు మరియు వంట నూనెలతో సహా ఆహారపదార్థములు;

(vi) ఇనుముతోను, ఉక్కుతోను తయారైన ఉత్పత్తులతో సహా ఇనుము మరియు ఉక్కు;

(vii) వార్తాపత్రికల కాగితము (న్యూసుప్రింటు), పేపరుబోర్డు మరియు అట్ట (స్ట్రాబోర్డు)తో సహా కాగితము;

(viii) పెట్రోలియము మరియు పెట్రోలియము ఉత్పత్తులు;

(ix) గింజలు తీసినదైనను తీయనిదైనను ముడిప్రత్తి మరియు ప్రత్తి గింజలు;

(x) ముడి జనపనార;

(xii) ఏ వస్తువుకు సంబంధించి, సంవిధానపు ఏడవ అనుసూచియొక్క సూచి III లోని 33వ నమోదునుబట్టి శాసనములను చేయుటకు పార్లమెంటుకు అధికారముకలదో ఆ వస్తువు అయియుండి కేంద్ర ప్రభుత్వము అధిసూచిత ఉత్తరువు ద్వారా, ఈ చట్ట ప్రయోజనములకై ఆవశ్యక వస్తువుగా ప్రఖ్యానించు ఏదైన ఇతర వస్తు వర్గము;

(బీ) "ఆహారపు పంటలు" అను పదపరిధిలో చెరకు పంటలు చేరియుండును;

(సీ) "అధిసూచిత ఉత్తరువు" అనగా రాజపత్రములో అధిసూచన చేసిన ఉత్తరువు అని అర్థము;

(సీసీ) "ఉత్తరువు" అను పదపరిధిలో ఆ ఉత్తరువు క్రింద జారీచేసిన ఆదేశము చేరియుండును;

(డీ) ఒక సంఘ రాజ్యక్షేత్రమునకు సంబంధించి "రాజ్యప్రభుత్వము" అనగా దాని పాలకుడు అని అర్థము;

(ఈ) "చక్కెర" అనగా–

(i) కలకండతో సహా, తొంబది శాతము కంటె ఎక్కువగా సూక్రోజును కలిగి ఏ రూపములోనైనను ఉన్న చక్కెర;

(ii) ఖందసారి చక్కెర, లేక బూరా చక్కెర లేక హొడుము చక్కెర లేక రవ్వ లేక చూర్ణము రూపములోనున్న ఏదైన చక్కెర; లేక

(iii) వాక్యూము ప్యాన్ చక్కెర ఫ్యాక్టరీలో తయారీ ప్రక్రియలో ఉన్న చక్కెర లేక అందు ఉత్పత్తియైన ముడి చక్కెర

అని అర్థము.

ఆవశ్యక వస్తువుల ఉత్పాదన, సరఫరా, పంపిణీ మున్నగు వాటిని అదుపుచేయు అధికారములు.

3. (1) ఏదేని ఆవశ్యక వస్తువుయొక్క సరఫరాలను కొనసాగించుటకు లేక పెంచుటకు లేక అవి న్యాయోచితముగా పంపిణీ అగునట్లును చౌక ధరలకు లభ్యమగునట్లును చేయుటకు, లేక భారతదేశ రక్షణకొరకుగాని సైనిక చర్యలను కట్టుదిట్టముగా నిర్వహించుటకొరకుగాని ఏదేని ఆవశ్యక వస్తువును పొందుటకు ఆ వస్తువుయొక్క ఉత్పాదనను, సరఫరాను, పంపిణీని మరియు వాటి వ్యాపార వాణిజ్యములను క్రమబద్ధము చేయుటకు, లేక నిషేధించుటకు నిబంధనచేయుట ఆవశ్యకమని లేక ఉపయుక్తమని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడినచో, ఆ ప్రభుత్వము ఉత్తరువు ద్వారా, అట్టి నిబంధన చేయవచ్చును;

(2) ఉపపరిచ్ఛేదము (1) ద్వారా ఒసగిన అధికారముల వ్యాపకతకు భంగము కలుగకుండ, దాని క్రింద చేసిన ఉత్తరువులో ఈ క్రింది వాటి కొరకు నిబంధనలు చేయవచ్చును:–

(ఏ) ఏదేని ఆవశ్యక వస్తువుయొక్క ఉత్పాదనను లేక తయారీని, లైసెన్సుల ద్వారాగాని పర్మిట్ల ద్వారాగాని లేక అన్యథాగాని క్రమబద్ధము చేయుటకు;

(బీ) ఒక భవనమునకు అనుబంధమైయున్నదైనను కాకున్నను ఏదేని బంజరు లేక వ్యవసాయయోగ్యమైన భూమిలో సాధారణముగా ఆహారపు పంటలను లేక నిర్దిష్ట ఆహారపు పంటలను పండించుటకై దానిని సేద్యములోనికి తెచ్చుటకు సాధారణముగా ఆహారపు పంటలను లేక నిర్దిష్ట ఆహారపు పంటల సేద్యమును అన్యథా కొనసాగించుటకు లేక పెంచుటకు;

(సీ) ఆవశ్యక వస్తువును కొనుగోలుచేయదగు లేక విక్రయించదగు ధరను అదుపు చేయుటకు;

(డీ) ఏదైన ఆవశ్యక వస్తువును నిల్వచేయుటను, రవాణాచేయుటను, పంపిణీ చేయుటను, వ్యయనము చేయుటను, ఆర్జించుటను, ఉపయోగించుటను లేక వినియోగించుటను లైసెన్సుల ద్వారాగాని, పర్మిట్లద్వారాగాని లేక అన్యథాగాని క్రమబద్ధము చేయుటకు;

(ఈ) మామూలుగా విక్రయమునకు పెట్టబడి ఏదేని ఆవశ్యక వస్తువును విక్రయించకుండ అపిపెట్టుటను నిషేధించుటకు;

(ఎఫ్) ఏదేని ఆవశ్యక వస్తువును నిలువ కలిగియున్న లేక దానిని ఉత్పత్తి చేయుచున్న లేక దాని క్రయ విక్రయముల వ్యాపారము చేయుచున్న ఏ వ్యక్తినైనను,-

(ఏ) అతడు నిలువ ఉంచిన లేక ఉత్పత్తిచేసిన లేక పొందిన పరిమాణము మొత్తమునుగాని లేక అందు నిర్దిష్ట భాగమునుగాని, లేక,

(బీ) అతడు బహుశ: ఉత్పత్తిచేయగల, లేక పొందగల వస్తువు విషయములో, అట్టి వస్తువును ఉత్పత్తిచేసినపుడు లేక పొందినపుడు దాని మొత్తమును గాని అందు నిర్దిష్ట భాగమునుగాని

కేంద్ర ప్రభుత్వమునకు లేక రాజ్య ప్రభుత్వమునకు లేక అట్టి ప్రభుత్వముయొక్క ఎవరేని అధికారికి లేక ఏజెంటుకు లేక అట్టి ప్రభుత్వమునకు చెందిన లేక అట్టి ప్రభుత్వము నియంత్రణలోనున్న నిగమము (కార్పొరేషను)నకు లేక ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచినట్టి ఇతర వ్యక్తికి లేక వర్గపు వ్యక్తులకు మరియు అట్టి పరిస్థితులలో విక్రయించవలసినదిగా, కోరుటకు.

<u>విశదీకరణము</u> 1:- ఆహార ధాన్యములు, వంటనూనె గింజలు, లేక వంట నూనెలకు సంబంధించి ఈ ఖండము క్రిందచేయు ఉత్తరువు ద్వారా సంబంధిత ప్రాంతములో అట్టి ఆహార ధాన్యములు, వంటనూనె గింజలు మరియు వంటనూనెల అంచనా వేసిన ఉత్పాదనను దృష్టియందుంచుకొని, అట్టి ప్రాంతములో ఉత్పత్తిదారులు విక్రయించవలసిన పరిమాణమును నియతముచేయవచ్చును మరియు ఉత్పత్తిదారులు కలిగియున్న, లేక సేద్యముచేయుచున్న వెరశి విస్తీర్ణమును దృష్టియందుంచుకొని శ్రేణీ ప్రాతిపదికపై కూడ అట్టి పరిమాణమును నియతము చేయవచ్చును, లేక నియతము చేయుటకు నిబంధనచేయవచ్చును.

<u>విశదీకరణము</u> 2:- ఈ ఖండము నిమిత్తము వ్యాకరణ రూపాంతరములతోను సజాతీయ పదములతోను "ఉత్పాదన" అను పదపరిధిలో వంటనూనెలు మరియు చక్కెర తయారీ చేరియుండును.

(జీ) ఆహార పదార్థములకు లేక నూలు బట్టలకు సంబంధించినట్టియు ఉత్తరువుచేయు ప్రాధికారి అభిప్రాయములో జనుల హితమునకు హానికరమైన లేక క్రమబద్ధముచేయనిచో హానికరముకాగల ఏదేని రకపు వాణిజ్య లేక ఆర్థిక వ్యవహారములను క్రమబద్ధముచేయుటకు లేక నిషేధించుటకు;

(హెచ్) పైన చెప్పిన విషయములలో దేనినైనను క్రమబద్ధముచేయు లేక నిషేధించు దృష్టితో ఏదేని సమాచారమును లేక గణాంకములను సేకరించుటకు;

(ఐ) ఏదేని ఆవశ్యక వస్తువుయొక్క ఉత్పాదన, సరఫరా లేక పంపిణీ లేక వాటి వ్యాపార, వాణిజ్యములు చేయుచున్న వ్యక్తుల వర్గమునకు సంబంధించి ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచదగు పుస్తకములను, లెక్కలను మరియు రికార్డులను నిర్వహించవలసినదిగాను మరియు తనిఖీకొరకు వాటిని దాఖలు చేయవలసినదిగాను, వాటికి సంబంధించి ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచదగు సమాచారమును అందజేయవలసినదిగాను ఆ వ్యక్తులను కోరుటకు;

(ఐఐ) లైసెన్సులు, పర్మిట్లు, లేక ఇతర దస్తావేజులను ఇచ్చుట లేక జారీ చేయుట; అందు నిమిత్తము ఫీజులు తీసికొనుట; ఏదేని అట్టి లైసెన్సు, పర్మిటు లేక ఇతర దస్తావేజులోని షరతులను తగురీతిని పాటించుటకై ప్రతిభూతి (సెక్యూరిటీ)గా ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచబడినట్టి పైకము, ఏదేని ఉన్నచో దానిని డిపాజిటుచేయుటకు; అట్లు డిపాజిటుచేసిన మొత్తమును లేక అందలి ఏదైన భాగమును అట్టి షరతులలో దేనినైనను ఉల్లంఘించినందులకుగాను కోల్పోవుటకుచేయు మరియు ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచు ప్రాధికారి అట్లు కోల్పోవుటను గూర్చి న్యాయనిర్ణయము చేయుటకు;

(జే) ఏవేని ఆనుషంగిక మరియు అనుపూరక విషయములకు - వీటిలో ఈ క్రిందివి చేరియుండును:- ప్రత్యేకించి, ఆవరణలు, వాయుయానము, జలయానములు, వాహనములు లేక ఇతర రవాణా సాధనములలో ప్రవేశించుట, వాటిని సోదాచేయుట లేక పరీక్షించుట మరియు జంతువులను సోదాచేయుట లేక పరీక్షించుట, మరియు అట్లు ప్రవేశించుటకు, సోదాచేయుటకు లేక పరీక్షించుటకు ప్రాధికారము పొందిన వ్యక్తి,-

(i) ఏ వస్తువుల విషయములో ఆ ఉత్తరువు ఉల్లంఘించుట జరిగినదని, జరుగుచున్నదని, లేక జరుగగలదని అట్టి వ్యక్తి విశ్వసించుటకు కారణముగలదో ఆ వస్తువులను మరియు ఆ వస్తువులు ఉన్నట్టి ఏవైన *ప్యాకేజీలను, కవరులను, లేక పేటికలను అభిగ్రహించుట;

(ii) అట్టి వస్తువులను తీసికొనిపోవుటకు ఉపయోగించిన ఏదేని వాయుయానము, జలయానము, వాహనము లేక ఇతర రవాణా సాధనము లేక జంతువు ఈ చట్టపు నిబంధనల క్రింద సమపహరణకులోనై ఉన్నదని అట్టి వ్యక్తి విశ్వసించుటకు కారణమున్నచో, అట్టి వాయుయానమును, జలయానమును, వాహనమును లేక ఇతర రవాణా సాధనమును లేక జంతువును అభిగ్రహించుట;

(iii) ఈ చట్టము క్రింది ఏదేని చర్యకు ఉపయోగకరమైనవని లేక సంబద్ధమైనవని అట్టి వ్యక్తి అభిప్రాయపడునట్టి ఏవేని లెక్కల పుస్తకములను మరియు దస్తావేజులను అభిగ్రహించుట; అట్టి లెక్క పుస్తకములు లేక దస్తావేజులు ఎవరి అభిరక్ష నుండి అభిగ్రహించనైనవో ఆ వ్యక్తి అట్టి లెక్క పుస్తకములను లేక దస్తావేజులను అభిరక్షయందు కలిగియున్న అధికారి సమక్షములో వాటి నకళ్లను తయారు చేసుకొనుటకు లేక వాటి నుండి ఉదాహృతులను తీసుకొనుటకు హక్కు కలిగి యుండును;

(3) ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎఫ్)ను, బట్టి చేసిన ఉత్తరువును పాటించుచు ఎవరేని వ్యక్తి ఏదేని ఆవశ్యక వస్తువును విక్రయించినపుడు, ఇందు ఇటు పిమ్మట నిబంధించినట్లు అతనికి దాని ధరను చెల్లించవలెను:-

(ఏ) ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని కంట్రోలు ధరను నియతము చేసినచో, అట్టి ధరకు అనుగుణముగా ఏదేని ధరను కరారు చేసికొనగలిగినయెడల, అట్లు కరారు చేసికొనిన ధర;

(బీ) అట్టి కరారేదియు చేసుకొనలేక పోయినయెడల, కంట్రోలు ధర ఏదేని ఉన్నచో దానిని బట్టి లెక్కకట్టిన ధర;

(సీ) ఖండము (ఏ) గాని ఖండము (బీ) గాని వర్తించనియెడల, విక్రయ తేదీన ఆ స్థానిక ప్రాంతములో అప్పుడున్న మార్కెటు రేటు చొప్పున లెక్కకట్టిన ధర.

(3ఏ) (i) ఏ స్థానిక ప్రాంతములోనైనను ఏవేని ఆహార పదార్థముల ధరల పెరుగుదలను అదుపు చేయుటకు లేక అక్రమ నిల్వలను నివారించుటకై ఉప పరిచ్ఛేదము (3)లో ఏమిఉన్నప్పటికిని ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎఫ్)ను

---

*బంగీలు.

బట్టి చేసిన ఉత్తరువును పాటించుచు ఆ స్థానిక ప్రాంతములో ఆ ఆహార పదార్థము లను విక్రయించవలసిన ధరను ఈ ఉపపరిచ్ఛేదపు నిబంధనల ప్రకారము క్రమబద్ధము చేయుట ఆవశ్యకమని కేంద్రప్రభుత్వము అభిప్రాయపడినచో, అట్లు క్రమబద్ధము చేయవలెనని రాజపత్రములో అధిసూచన ద్వారా ఆదేశించవచ్చును.

(ii) ఈ ఉపపరిచ్ఛేదము క్రింద జారీచేసిన ఏ అధిసూచనయయినను, అందులో నిర్దిష్టపరచదగు మూడు మాసములకు మించని కాలావధిపాటు అమలులో ఉండును.

(iii) ఈ ఉపపరిచ్ఛేదము క్రింద అధిసూచన జారీచేసిన పిమ్మట ఎవరేని వ్యక్తి, అందు నిర్దిష్టపరచిన రకపు ఆహార పదార్థములను మరియు అట్లు నిర్దిష్ట పరచిన స్థానిక ప్రాంతములో, ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎఫ్)ను బట్టి చేసిన ఉత్తరువును పాటించుచు విక్రయించినయెడల, ఆ విక్రయదారుకు ఈ క్రింద తెలిపినట్లు దాని ధరను చెల్లించవలెను:-

(ఏ) ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని కంట్రోలు ధరను నియతముచేసినచో, అట్టి ధరకు అనుగుణముగా ఏదేని ధరను కరారు చేసికొనగలిగినయెడల అట్లు కరారు చేసికొనిన ధర,

(బీ) అట్టి కరారేదియు చేసుకొనలేకపోయినయెడల, కంట్రోలు ధర ఏదేని ఉన్నచో, దానిని బట్టి లెక్కకట్టిన ధర,

(సీ) ఖండము (ఏ)గాని, ఖండము (బీ)గాని వర్తించనియెడల, అధిసూచన తేదీకి అవ్యవహిత పూర్వపు మూడు మాసముల కాలావధిలో ఆ స్థానిక ప్రాంతములో అప్పుడున్న సగటు మార్కెటు రేటునుబట్టి లెక్కకట్టిన ధర;

(iv) ఖండము (iii) లోని ఉపఖండము (సీ) నిమిత్తము, ఆ స్థానిక ప్రాంతములో అప్పుడున్న సగటు మార్కెటు రేటును, ఈ విషయములో కేంద్ర ప్రభుత్వము ప్రాధికారమొసగిన అధికారి, ఆ స్థానిక ప్రాంతమునకు లేక పొరుగున ఉన్న స్థానిక ప్రాంతమునకు సంబంధించి, అంకెలు ప్రచురించబడి, లభ్యమగు మార్కెటు రేట్లనుబట్టి నిర్ధారణ చేయవలెను; మరియు అట్లు నిర్ధారణ చేసిన సగటు మార్కెటు రేటు అంతిమమై ఉండును మరియు దానిని గూర్చి ఏ న్యాయస్థానములోను ప్రశ్నించవరాదు.

(3బీ) ఉపపరిచ్ఛేదము (3ఏ) క్రింద ఏ ఆహారధాన్యములకు, వంటనూనె గింజ లకు, వంటనూనెలకు సంబంధించి అధిసూచన ఏదియు జారీకాలేదో లేక అట్టి అధిసూచన జారీయైయుండి అమలులో ఉండుట ఆగిపోయినదో అట్టి ఏదేని గోధు లేక రకపు ఆహార ధాన్యములకు, వంటనూనె గింజలకు, లేక వంటనూనెలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వమునకు, లేక రాజ్యప్రభుత్వమునకు లేక అట్టి ప్రభుత్వముయొక్క ఎవరేని అధికారికి లేదా ఏజెంటుకు లేక అట్టి ప్రభుత్వమునకు చెందిన లేక అట్టి ప్రభుత్వము నియంత్రణలోనున్న నిగమము (కార్పొరేషను)నకు విక్రయించవలెనని ఎవరేని వ్యక్తిని, ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎఫ్)ను బట్టి చేసిన ఉత్తరువు ద్వారా కోరినపుడు, ఉపపరిచ్ఛేదము (3)లో తద్విరుద్ధముగా ఏమి ఉన్నప్పటికిని, సందర్భాను సారముగ, అట్టి ఆహార ధాన్యముల, వంటనూనె గింజల లేక వంటనూనెల విషయములో రాజ్యప్రభుత్వము, కేంద్రప్రభుత్వము యొక్క పూర్వామోదముతో ఈ క్రింది వాటిని దృష్టియందుంచుకొని నిర్దిష్టపరచిన సేకరణ ధరకు సమానమైన మొత్తమును సంబంధించిన వ్యక్తికి చెల్లించవలెను:-

(ఏ) అట్టి గోధు లేక రకపు ఆహారధాన్యములకు, వంటనూనెగింజలకు లేక వంటనూనెలకు ఈ పరిచ్ఛేదము క్రింద లేక తత్సమయమున అమలులోనున్న ఏదేని ఇతర శాసనము ద్వారా లేక దాని క్రింద నియతము చేసిన కంట్రోలు ధర ఏదేని ఉన్నచో, ఆ ధర,

(బీ) సాధారణముగా పండగల పంట దిగుబడుల అంచనా,

(సీ) అట్టి గోధు లేక రకపు ఆహార ధాన్యములను, వంటనూనె గింజలను లేక వంటనూనెలను వినియోగదారులకు, ప్రత్యేకించి వినియోగదారులలో బలహీన వర్గముల వారికి, యుక్తమైన ధరలకు లభ్యమగునట్లు చేయవలసిన అక్కర; మరియు

(డీ) సంబంధించిన గోధు లేక రకపు ఆహార ధాన్యముల, వంటనూనె గింజల లేక వంటనూనెల ధరలకు సంబంధించి వ్యవసాయ ధరల కమీషను చేసిన సిఫారసులు ఏవేని ఉన్నచో, అవి.

(3సీ) ఏదేని రకపు చక్కెరను (కేంద్ర ప్రభుత్వమునకుగాని ఏదేని రాజ్య ప్రభుత్వమునకుగాని అట్టి ప్రభుత్వముయొక్క ఎవరేని అధికారికి లేదా ఏజెంటుకుగాని ఎవరేని ఇతర వ్యక్తికి లేక వర్గపు వ్యక్తులకుగాని) విక్రయించవలెనని ఎవరేని ఉత్పత్తిదారును ఉపపరిచ్ఛేదము (2)లోని ఖండము (ఎఫ్)ను బట్టి చేసిన ఉత్తరువు ద్వారా కోరియుండి, అట్టి చక్కెర విషయములో ఉపపరిచ్ఛేదము (3ఏ) క్రింద అధిసూచన ఏదియు జారీకానియెడల లేక ఏదేని అట్టి అధిసూచన జారీయైయుండి కాలము గడచిపోయినందువలన అమలులోనుండుట ఆగిపోయినయెడల అప్పుడు, ఉపపరిచ్ఛేదము (3)లో ఏమి ఉన్నప్పటికిని, కేంద్రప్రభుత్వము ఉత్తరువు ద్వారా ఈ క్రింది వాటిని దృష్టియందుంచుకొని నిర్ధారణచేయు చక్కెర ధరనుబట్టి దానికొరకు లెక్కకట్టిన మొత్తమును ఆ ఉత్పత్తిదారుకు చెల్లించవలెను:—

(ఏ) ఈ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వము చెరకుకొరకై నియతము చేసిన కనీసపు ధర ఏదేని ఉన్నచో, ఆ ధర;

(బీ) చక్కెర తయారీ కొరకైన వ్యయము;

(సీ) దాని కొరకు చెల్లించిన లేక చెల్లించవలసిన సుంకము లేక పన్ను ఏదేని ఉన్నచో అది; మరియు

(డీ) చక్కెరను తయారుచేయు వర్తకములో పెట్టిన మూలధనముపై యుక్తమైన రాబడి వచ్చునట్లు చేయుట.

మరియు వేరు వేరు ప్రాంతములకు, లేక వేరు వేరు ఫ్యాక్టరీలకు లేక వేరు వేరు రకముల చక్కెరలకొరకు ఆయా సమయములందు వేరు వేరు ధరలను నిర్ధారణ చేయవచ్చును.

<u>విశదీకరణము</u>:— ఈ ఉపపరిచ్ఛేదము నిమిత్తము "ఉత్పత్తిదారు" అనగా చక్కెరను తయారుచేయు వర్తకమును సాగించుచున్న వ్యక్తి అని అర్థము.

(4) ఏదేని ఆవశ్యక వస్తువుయొక్క ఉత్పాదనను, సరఫరాను కొనసాగించుటకై లేక పెంచుటకై కేంద్రప్రభుత్వము ఉత్తరువు ద్వారా, అందు నిర్దిష్టపరచినట్టి ఆ వస్తువుయొక్క ఉత్పాదన మరియు సరఫరా చేయుచున్న ఏదేని సంస్థ మొత్తమునకు గాని అందలి భాగమునకుగాని సంబంధించి ఆ ఉత్తరువులో నిబంధించిన కంట్రోలును గూర్చిన కృత్యములను నిర్వర్తించుటకు (ఇందు ఇటు పిమ్మట ప్రాధికృత కంట్రోలరు అని నిర్దేశించిన) ఎవరేని వ్యక్తికి ప్రాధికారమొసగుట ఆవశ్యకమని తాను భావించినచో ఆ వ్యక్తికి అట్లు ప్రాధికారమొసగవచ్చును; ఏదేని సంస్థకు లేక అందలి భాగమునకు సంబంధించి అట్టి ఉత్తరువు అమలులో ఉన్నంతకాలము—

(ఏ) ప్రాధికృత కంట్రోలరు తన కృత్యములను, కేంద్రప్రభుత్వము తనకు ఇచ్చిన ఏవేని అనుదేశముల ప్రకారము నిర్వర్తించవలెను; అయినప్పటికిని, ఆ ఉత్తరువు ద్వారా నిర్దిష్టముగా నిబంధించినంతమేరకు తప్ప, ఆ సంస్థ నిర్వహణ బాధ్యతగల

వ్యక్తుల కృత్యములను నిర్ధారణచేయు ఏదేని అనుశాసనమునందలి లేక ఏదైన పత్రము నందలి నిబంధనలకు అనుగుణముగా లేని ఏదేని ఆదేశమునిచ్చుటకు అతనికి ఎట్టి అధికారము ఉండదు; మరియు

(బీ) ఆ సంస్థను లేక అందలి భాగమును ఆ ఉత్తరువు నిబంధనల క్రింద ప్రాధికృత కంట్రోలరు ఇచ్చిన ఏవేని ఆదేశముల ననుసరించి నిర్వహించవలెను, మరియు ఆ సంస్థకు లేక దాని భాగమునకు సంబంధించి ఏవేని యాజమాన్యపు కృత్యములను నిర్వహించుచున్న ఏ వ్యక్తియైనను ఏవేని అట్టి ఆదేశములను పాటించ వలెను.

(1967 లోని 14వ చట్టముయొక్క 2వ పరిచ్ఛేదము ద్వారా చొప్పించిన 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదములు (4ఏ), (4బీ), మరియు (4సీ)లు 31-3-1968 నుండి అమలునందుండుట ఆగిపోయినవి) 1974 లోని 56వ చట్టముయొక్క పరిచ్ఛేదము 2, మరియు అనుసూచి 1 ద్వారా రద్దు చేయన్నైనది.

(5) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ఉత్తరువును-

(ఏ) అది సాధారణ స్వభావముగల లేక ఒక తరగతికి చెందిన వ్యక్తులపై ప్రభావమును చూపు ఉత్తరువైన సందర్భములో, రాజపత్రములో అధిసూచించవలెను; మరియు

(బీ) అది ఒక నిర్దిష్ట వ్యక్తికి ఉద్దేశించిన ఉత్తరువు అయిన సందర్భ ములో అట్టి వ్యక్తికి-

(i) అందచేయుట లేక ఇవ్వజూపుట ద్వారా, లేక

(ii) దానిని అట్లు అందచేయలేకపోయినచో లేక ఈయలేకపోయినచో, ఆ వ్యక్తి నివసించుచున్న ఆవరణ వెలుపలి ద్వారముపైగాని స్పష్టముగా కనుపించు ఏదేని ఇతర భాగములోగాని దానిని అంటించుట ద్వారా అట్టి వ్యక్తికి దానిని తామీలు చేయవలెను. మరియు దానిని గూర్చి ఒక వ్రాతమూలకమైన నివేదికను తయారుచేసి ఇరుగు పొరుగున నివసించుచున్న ఇద్దరు వ్యక్తులను దానికి సాక్షులుగా ఉంచవలెను;

(6) కేంద్ర ప్రభుత్వముగాని, కేంద్ర ప్రభుత్వపు ఎవరేని అధికారి లేక ప్రాధికారిగాని ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి ఉత్తరువును, దానిని చేసిన తరువాత, సాధ్యమైనంత శీఘ్రముగా పార్లమెంటు ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను.

రాజ్య ప్రభుత్వములపై కర్తవ్యములను మోపుట మొదలగునవి.

4. 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఉత్తరువు కేంద్ర ప్రభుత్వమునకు లేక రాజ్యప్రభుత్వమునకు లేక కేంద్రప్రభుత్వముయొక్క లేక రాజ్యప్రభుత్వముయొక్క అధికారులకు లేక ప్రాధికారులకు అధికారములనొసగవచ్చును, వారిపై కర్తవ్యములను మోపవచ్చును; ఏదేని రాజ్యప్రభుత్వమునకు లేక దాని అధికారులకు లేక ప్రాధికారులకు ఏవేని అట్టి అధికారముల వినియోగమును గురించిన ఏవేని అట్టి కర్తవ్యముల నిర్వహణను గురించిన ఆదేశములు అందు ఉండవచ్చును.

అధికారముల ప్రత్యాయోజనము.

5. 3వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువులను చేయుటకు లేక అధిసూచనలను జారీచేయుటకుగల అధికారమును ఆదేశములో నిర్దిష్టపరచునట్టి విషయములకు సంబంధించియు అట్టి షరతులు ఏవేని ఉన్నచో వాటికి లోబడియు ఆదేశములో నిర్దిష్ట పరచునట్టి-

(ఏ) కేంద్ర ప్రభుత్వమునకు అధీనస్థుడైన అధికారి లేక ప్రాధికారి, లేక,

(బీ) రాజ్యప్రభుత్వము లేక రాజ్యప్రభుత్వమునకు అధీనస్థుడైన అధికారి లేక ప్రాధికారి,

కూడ వినియోగించదగియుండునని కేంద్రప్రభుత్వము, అధిసూచిత ఉత్తరువు ద్వారా, ఆదేశించవచ్చును.

ఇతర అనుశాసనములకు అననుగుణమైన ఉత్తరువుల ప్రభావము.

6. 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఏదైన ఉత్తరువులో, ఈ చట్టము కాకుండ ఏదేని ఇతర అనుశాసనములోగాని ఈ చట్టము కాకుండ ఏదేని ఇతర అనుశాసనమును బట్టిగాని ప్రభావము కలిగియున్న ఏదేని పత్రములో దానికి అననుగుణముగా ఏమి ఉన్నప్పటికిని, ఆ ఉత్తరువు ప్రభావము కలిగియుండును.

ఆవశ్యక వస్తువు యొక్క అధిహరణ.

6ఏ. ఏదేని ఆవశ్యకవస్తువుకు సంబంధించి 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఉత్తరువుననుసరించి దానిని అభిగ్రహించినయెడల, ఏ జిల్లాలో లేక ప్రెసిడెన్సీ పట్టణములో అట్టి ఆవశ్యకవస్తువును అభిగ్రహించినారో ఆ కలెక్టరుకు అకారణమైన జాప్యములేకుండ అభిగ్రహణను గూర్చిన రిపోర్టు పంపవలెను; అట్టి ఉత్తరువును ఉల్లంఘించినందులకు అభియోగము తేబడినను తేబడకున్నను, అట్లు అభిగ్రహించిన ఆవశ్యకవస్తువును తనిఖీచేయుటకై తన సమక్షమున దాఖలుచేయవలెనని ఆదేశించుట ఉపయుక్తమని కలెక్టరు భావించినచో అట్లు ఆదేశించవచ్చును, మరియు ఆ ఉత్తరువుయొక్క ఉల్లంఘన జరిగినదని తనకు రూఢియైనచో,-

(ఏ) అట్లు అభిగ్రహించిన ఆవశ్యకవస్తువును;

(బీ) దేనిలో అట్టి ఆవశ్యకవస్తువు ఉన్నదో అట్టి ఏదేని ప్యాకేజీ (బంగీ)ని, కవరును, లేక పేటికను మరియు

(సీ) అట్టి ఆవశ్యకవస్తువును తీసికొనిపోవుటకు ఉపయోగించిన ఏదైన జంతువును, వాహనమును, జలయానమును, లేక ఇతర రవాణా సాధనమును;

అధిహరణచేయుటకై ఉత్తరువు చేయవచ్చును:

అయితే ఈ చట్టముయొక్క ఏ ఇతర నిబంధన క్రిందనైనను తీసికొనదగు ఏదేని చర్యకు భంగముకలుగకుండ, ఏదేని ఆహారధాన్యములకు లేక వంటనూనె గింజలకు సంబంధించి 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఉత్తరువుననుసరించి ఒక ఉత్పత్తిదారునుండి ఆహార ధాన్యములు లేక వంటనూనె గింజలు అభిగ్రహించినయెడల, అభిగ్రహించిన అట్టి ఆహార ధాన్యములు లేక వంటనూనె గింజలు అతడు ఉత్పత్తి చేసినవైనచో, వాటిని ఈ పరిచ్ఛేదము క్రింద అధిహరణ చేయరాదు:

అంతేకాక, సరుకులను లేక ప్రయాణీకులను తీసికొనిపోవుటకు అద్దెకు ఉపయోగించిన ఏదేని జంతువు, వాహనము, జలయానము లేక ఇతర రవాణా సాధనము విషయములో, అట్టి జంతువు, వాహనము జలయానము లేక ఇతర రవాణా సాధనము యొక్క సొంతదారు ఇష్టమునుబట్టి దానిని అధిహరణచేయుటకు బదులుగా, అట్టి జంతువు, వాహనము, జలయానము లేక ఇతర ప్రయాణ సాధనముపై తీసికొని పోవుచున్న ఆవశ్యకవస్తువును అభిగ్రహించిన తేదీనగల మార్కెటు ధరకు మించని జుర్మానా చెల్లించుటకు అతనికి అవకాశము నీయవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేసిన ఏదేని ఆవశ్యకవస్తువుయొక్క అభిగ్రహణను గూర్చిన రిపోర్టు అందినమీదటగాని దానిని తనిఖీచేసిన మీదటగాని, ఆ ఆవశ్యకవస్తువు శీఘ్రముగను, సహజముగను చెడిపోవునదని లేక ప్రజాహితము దృష్ట్యా అట్లు చేయుట అన్యథా ఉపయుక్తమని కలెక్టరు అభిప్రాయపడినయెడల, అతడు-

(i) ఈ చట్టము క్రింద లేక తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద అట్టి ఆవశ్యకవస్తువుకు నియతముచేసిన కంట్రోలు ధర ఏదేని ఉన్నచో, ఆ కంట్రోలు ధరకు దానిని విక్రయించవలెనని ఉత్తరువు చేయవచ్చును; లేక

(ii) అట్టి ధర ఏదియు నియతము కానియెడల, దానిని బహిరంగ వేలము ద్వారా విక్రయించవలెనని ఉత్తరువు చేయవచ్చును:

అయితే ఆహార ధాన్యముల విషయములో, కలెక్టరు, అవి న్యాయోచితముగా పంపిణీ అగుటకును, చౌకధరలకు లభ్యమగుటకును, ప్రజలకు అట్టి ఆహార ధాన్యములను చిల్లరగా విక్రయించుటకై, కేంద్రప్రభుత్వము లేక సందర్భానుసారముగా రాజ్యప్రభుత్వము నియతముచేసిన ధరకు చౌకధరల దుకాణముల ద్వారా వాటిని విక్రయించవలెనని ఉత్తరువు చేయవచ్చును.

(3) పైన చెప్పినట్లు, ఏదేని అవశ్యక వస్తువును విక్రయించినయెడల, దాని విక్రయ రాబడిని, ఏదేని అట్టి విక్రయముకొరకు లేక వేలముకొరకైన వ్యయములను లేక దానికి సంబంధించిన ఇతర అనుషంగిక వ్యయములను పట్టుకొని—

(ఏ) కలెక్టరు అంతిమముగా అధిహరణ ఉత్తరువేదియు చేయనియెడల,

(బీ) పరిచ్ఛేదము 6సీ యొక్క ఉపపరిచ్ఛేదము (1) క్రింద అపీలులో చేసిన ఉత్తర్వులో కోరినయెడల,

(సీ) ఈ పరిచ్ఛేదము క్రింద దేని విషయములో అధిహరణ ఉత్తరువు చేయనైనదో, ఆ ఉత్తరువుయొక్క ఉల్లంఘనకై తేబడిన అభియోగములో, సంబంధించిన వ్యక్తిని దోషముక్తుని చేసినయెడల,—

దాని సొంతదారుకుగాని ఎవరి నుండి దానిని అభిగ్రహించినారో ఆ వ్యక్తికి గాని చెల్లించవలెను.

6బీ. (1) పరిచ్ఛేదము 6ఏ క్రింద ఏదేని అవశ్యకవస్తువుయొక్క అధిహరణకై ఉత్తరువేదియు — అట్టి అవశ్యకవస్తువు, ప్యాకేజీ (బంగి), కవరు, పేటిక, జంతువు, వాహనము, జలయానము లేక ఇతర రవాణా సాధనముయొక్క సొంతదారుకు లేక దానిని ఎవరి నుండి అభిగ్రహించినారో ఆ వ్యక్తికి— అవశ్యక వస్తువును అధిహరణ చేయుటకు పూర్వము సంజాయిషీ నోటీసును జారీచేయుట.

(ఏ) ఆ అవశ్యకవస్తువు, ప్యాకేజీ (బంగి), కవరు, పేటిక, జంతువు, వాహనము, జలయానము లేక ఇతర రవాణా సాధనమును ఏ ఆధారములపై అధిహరణ చేయుటకు ప్రతిపాదించనైనదో అతనికి తెలియపరచుచు ఒక నోటీసును ఇచ్చిననే తప్ప,

(బీ) అధిహరణ చేయుటకుగల ఆధారములను కాదనుచు, నోటీసులో నిర్దిష్ట పరచు యుక్తమైనట్టి కాలావధిలోపల వ్రాతమూలకముగా విన్నవించుకొనుటకు ఒక అవకాశమునిచ్చిననే తప్ప, మరియు

(సీ) ఆ విషయములో ఆకర్ణించబడుటకు యుక్తమైన అవకాశమునిచ్చిననే తప్ప;—

చేయరాదు.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలకు భంగము కలుగకుండ, ఏదేని జంతువు, వాహనము, జలయానము లేక ఇతర రవాణా సాధనముయొక్క సొంతదారుకు అతని ఏజంటు ఎవరేని ఉన్నచో అతనికి మరియు ఆ జంతువు, వాహనము, జలయానము లేక ఇతర రవాణా సాధనముయొక్క బాధ్యతగలవ్యక్తికి తెలియకుండ లేక అతని మౌనానుకూలతలేకుండ, ఆ అవశ్యకవస్తువును తీసికొనుపోవుటకు దానిని ఉపయోగించినారని వారిలో ప్రతి ఒక్కరు దానిని అట్లు ఉపయోగించకుండునట్లు యుక్తమైన మరియు అవశ్యకమైన ముందు జాగ్రత్తలన్నియు తీసికొనినారనియు కలెక్టరు తృప్తి చెందునట్లు దాని సొంతదారు రుజువుచేసినచో, పరిచ్ఛేదము 6ఏ క్రింద ఆ జంతువు, వాహనము, జలయానము లేక ఇతర రవాణా సాధనమును అధిహరణచేయు ఉత్తరువేదియు చేయరాదు.

(3) ఏదేని అవశ్యకవస్తువును, ప్యాకేజి (బంగీ)ని, కవరును, పేటికను, జంతువును, వాహనమును, జలయానమును లేక ఇతర రవాణా సాధనమును అధిహరణ చేయు ఉత్తరువేదియు, ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఏ) క్రింద ఇచ్చిన నోటీసు ఆ ఖండపు నిబంధనలు సారతః పాటించబడినవో, ఆ నోటీసులో ఏదేని లోపము లేక క్రమరాహిత్యము ఉన్నదను కారణ మాత్రముననే శాసనమాన్యత లేనిదికాదు.

అపీలు.

6సీ. (1) పరిచ్ఛేదము 6ఏ క్రింద అధిహరణ ఉత్తరువు వలన వ్యధితుడైన ఏ వ్యక్తియైనను అట్టి ఉత్తరువు అతనికి అందచేసిన తేదీనుండి ఒక మాసములోపల సంబంధించిన రాజ్యప్రభుత్వము నియమించిన ఎవరేని న్యాయిక ప్రాధికారికి అపీలు చేసుకొనవచ్చును; ఆ న్యాయిక ప్రాధికారి, అపీలుదారుకు ఆకర్ణించబడుటకు అవకాశమునిచ్చిన పిమ్మట ఏ ఉత్తరువుపై అపీలుచేయనైనదో ఆ ఉత్తరువును ఖాయ పరచుచు, మార్పుచేయుచు లేక రద్దుచేయుచు, తాను సబబని తలచునట్టి ఉత్తరువు చేయవచ్చును.

(2) పరిచ్ఛేదము 6ఏ క్రింది ఉత్తరువును అట్టి న్యాయిక ప్రాధికారి మార్పు లేక రద్దుచేసినయెడల, లేక పరిచ్ఛేదము 6ఏ క్రింద దేని విషయములో అధిహరణ ఉత్తరువు చేయనైనదో ఆ ఉత్తరువుయొక్క ఉల్లంఘనకై తేబడిన అభియోగములో, సంబంధించిన వ్యక్తిని దోషముక్తుని చేసినయెడల మరియు రెంటిలో ఏ సందర్భములో నైనను అభిగ్రహించిన అవశ్యకవస్తువును ఏదేని కారణమువలన తిరిగి ఇచ్చుటకు సాధ్యముకానిచో, పరిచ్ఛేదము 6ఏ లోని ఉపపరిచ్ఛేదము (3) ద్వారా నిబంధించినట్లు తప్ప, ఆ అవశ్యకవస్తువును ప్రభుత్వమునకు విక్రయించియుండిన ఎట్లో అట్లు దాని ధరను అవశ్యకవస్తువును అభిగ్రహించిన దినము నుండి లెక్కకట్టిన యుక్తమైన వడ్డీతో సహా అట్టి వ్యక్తికి చెల్లించవలెను,- మరియు అట్టి ధరను-

(i) ఆహార ధాన్యములు, వంటనూనె గింజలు లేక వంటనూనెల విషయములో, 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3బీ) నిబంధనలననుసరించి,

(ii) చక్కెర విషయములో, 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3సీ) నిబంధనలననుసరించి, మరియు

(iii) ఏదేని ఇతర అవశ్యకవస్తువు విషయములో, 3వ పరిచ్ఛేదపు ఉప పరిచ్ఛేదము (3) యొక్క నిబంధనలననుసరించి,

నిర్ధారణ చేయవలెను.

అధిహరణ చేయుటకైన అధినిర్ణయము ఇతర శిక్షలకు అడ్డురాకుండుట.

6డీ. ఈ చట్టము క్రింది ఏదేని అధిహరణను గూర్చి కలెక్టరుచేసిన అధినిర్ణయమునకు గురియైన వ్యక్తికి ఈ చట్టము క్రింద అతడు పాత్రుడైయుండునట్టి ఏదేని శిక్షను విధించుటను ఆ అధినిర్ణయము నివారించదు.

కొన్ని కేసులలో అధికారితకు అడ్డంకి.

6ఈ. ఏదేని అవశ్యకవస్తువుకు సంబంధించి 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఉత్తరువుననుసరించి ఆ వస్తువును అభిగ్రహించినపుడెల్లను లేక అట్టి అవశ్యకవస్తువు ఉన్న ఏదేని ప్యాకేజీ (బంగీ)ని, కవరును, లేక పేటికను లేక అట్టి అవశ్యకవస్తువును చేరవేయుటకు ఉపయోగించిన ఏదేని జంతువును, వాహనమును, జలయానమును లేక రవాణా సాధనమును పరిచ్ఛేదము 6ఏ క్రింద అధిహరణ చేయులోపున అభిగ్రహించినపు డెల్లను అట్టి అవశ్యకవస్తువు, ప్యాకేజీ (బంగీ), కవరు, పేటిక, జంతువు, వాహనము, జలయానము, లేక ఇతర రవాణా సాధనముయొక్క స్వాధీనమును, ఇచ్చి వేతను, వ్యయనమును, విడుదలను, లేక పంపిణీని గురించి ఉత్తరువులు చేయుటకు కలెక్టరుకుగాని సందర్భానుసారముగ పరిచ్ఛేదము 6సీ క్రింద సంబంధించిన రాజ్య ప్రభుత్వమునకుగాని అధికారిత ఉండును; మరియు తత్సమయమున అమలునందున్న

ఏదేని ఇతర శాసనములో తద్విరుద్ధముగా ఏమి ఉన్నప్పటికిని, ఏదేని న్యాయస్థానము నకు, ట్రిబ్యునలుకు లేక ఇతర ప్రాధికారికి అట్టి అధికారిత ఉండదు.

7. (1) 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఏదేని ఉత్తరువును ఎవరేని వ్యక్తి ఉల్లంఘించినచో,- శాస్తులు.

(ఏ) అతడు,-

(i) ఆ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లోని ఖండము (హెచ్) లేక ఖండము (ఐ)ని బట్టి చేసిన ఉత్తరువు విషయములో, ఒక సంవత్సరము దాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపదగియుండును మరియు జుర్మానాకు కూడా పాత్రుడగును, మరియు

(ii) ఏదేని ఇతర ఉత్తరువు విషయములో, మూడు మాసములకు తక్కువ కాకుండ, అయితే ఏడు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపదగియుండును, మరియు జుర్మానాకు కూడా పాత్రుడగును:

అయితే న్యాయస్థానము, తీర్పులో పేర్కొను సరియైన మరియు ప్రత్యేకమైన కారణములనుబట్టి, మూడు మాసముల కంటె తక్కువ కాలావధికి కారావాస శిక్ష విధించవచ్చును;

(బీ) ఏ ఆస్తి విషయములో ఉత్తరువు ఉల్లంఘించడమైనదో ఆ ఆస్తి ప్రభుత్వపరము కావలెను.

(సీ) ఆ ఆస్తి ఉన్న ఏదైన ప్యాకేజీ (బంగీ), కవరు లేక పేటిక మరియు ఆ ఆస్తిని చేరవేయుటకు ఉపయోగించిన ఏదేని జంతువు, వాహనము, జలయానము లేక ఇతర రవాణా సాధనము, ప్రభుత్వపరము కావలెనని న్యాయస్థానము ఉత్తరువుచేసినచో, దానిని అట్లు ప్రభుత్వపరము చేయవలెను.

(2) 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4)లోని ఖండము (బీ) క్రింద ఆదేశము ఏ వ్యక్తికి ఈయనైనదో అట్టి ఏ వ్యక్తి అయినను, ఆ ఆదేశమును పాటించనిచో అతడు మూడు మాసములకు తక్కువకాకుండ, అయితే ఏడు సంవత్సరములదాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపదగియుండును మరియు జుర్మానాకు కూడా పాత్రుడగును;

అయితే న్యాయస్థానము, తీర్పులో పేర్కొను ఏవేని పర్యాప్తమైన మరియు ప్రత్యేకమైన కారణములనుబట్టి, మూడు మాసముల కంటె తక్కువ కాలావధికి కారావాస శిక్ష విధించవచ్చును.

(2ఏ) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఏ) లోని ఉపఖండము (ii) క్రింది లేక ఉపపరిచ్ఛేదము (2) క్రింది ఏదేని అపరాధమునకు దోషస్థాపన జరిగిన ఎవరేని వ్యక్తిపై, అదే నిబంధన క్రింద అపరాధమునకు మరల దోషస్థాపన జరిగినచో అతడు రెండవ మరియు ఆ తరువాతి ప్రతి ఒక అపరాధమునకు ఆరు మాసముల కంటె తక్కువ కాకుండ, అయితే ఏడు సంవత్సరములదాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపదగియుండును. మరియు జుర్మానాకు కూడ పాత్రుడగును:

అయితే న్యాయస్థానము, తీర్పులో పేర్కొను ఏవేని పర్యాప్తమైన మరియు ప్రత్యేకమైన కారణములనుబట్టి, ఆరు మాసముల కంటె తక్కువ కాలావధికి కారావాస శిక్ష విధించవచ్చును.

(2బీ) ఉపపరిచ్ఛేదములు (1), (2) మరియు (2ఏ)ల నిమిత్తము ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (ఏ)లోని ఉపఖండము (ii) క్రింది లేక

ఉపపరిచ్ఛేదము (2) క్రింది ఏదేని అపరాధము వలన జనసామాన్యమునకుగాని ఎవరేని వ్యక్తికిగాని అంతగా కీడు కలుగలేదను సంగతి మూడు మాసముల కంటె లేక సందర్భానుసారముగా; ఆరు మాసముల కంటె తక్కువ కాలావధికి కారావాస దండనోత్తరువు చేయుటకు పర్యాప్తమైన మరియు ప్రత్యేకమైన కారణమగును.

(3) ఎవరేని వ్యక్తిపై ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏదేని అపరాధమునకు దోషస్థాపన జరిగియుండి ఏదేని అవశ్యకవస్తువు విషయములో ఉత్తర్వును ఉల్లంఘించినందులకు ఆ ఉపపరిచ్ఛేదము క్రింది అపరాధమునకు మరల దోషస్థాపన జరిగిన యెడల, అట్టి వ్యక్తిపై దోషస్థాపన చేసిన న్యాయస్థానము ఉత్తరువు ద్వారా, ఆ ఉపపరిచ్ఛేదము క్రింద అతనిపై విధించదగిన ఏదేని శాస్తికి అదనముగా ఆ వ్యక్తి ఆ అవశ్యకవస్తువుయొక్క వర్తకము ఏదియు, ఆరు మాసములకు తక్కువ కాకుండ న్యాయస్థానము ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచునట్టి కాలావధిపాటు, చేయరాదని ఆదేశించవచ్చును.

కొన్ని మొత్తములను భూమిశిస్తు బకాయిలవలె లేక ఒక పబ్లిక్ *డిమాండ్‌వలె వసూలుచేయుటకు కేంద్ర ప్రభుత్వమునకు అధికారము.

7ఏ. (1) (ఏ) 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఏదేని ఉత్తరువు ననుసరించి ఏదైన మొత్తమును చెల్లించవలసిన, లేక

(బీ) ఏదేని మొత్తమును ఏదేని ఖాతాలోగాని, ఆ పరిచ్ఛేదము క్రింద చేసిన ఏదేని ఉత్తరువు ద్వారా లేక దాని ననుసరించి ఏర్పాటైన నిధిలోగాని జమచేయవలసిన ఎవరేని వ్యక్తి, అట్టి మొత్తమును పూర్తిగాగాని అందలి ఏదేని భాగమునుగాని చెల్లించుటలో లేక డిపాజిటుచేయుటలో వ్యతిక్రమము జరుపునెడల,- అట్టి ఉత్తరువు అవశ్యకవస్తువుల (సవరణ) చట్టము, 1984 ప్రారంభమగుటకు పూర్వము చేసినదైనను ప్రారంభమైన తరువాత చేసినదైనను సరే, అట్టి మొత్తమును చెల్లించవలసిన లేక డిపాజిటు చేయవలసిన బాధ్యత అట్టి వ్యక్తికి అట్టి ప్రారంభమునకు పూర్వము ఏర్పడినను తరువాత ఏర్పడినను సరే- ఏ మొత్తము విషయములో అట్టి వ్యతిక్రమము జరిగినదో ఆ మొత్తము అట్టి వ్యతిక్రమము జరిగిన తేదీనుండి దానిని వసూలుచేయు వరకు సాలీనా పదునైదు శాతము రేటు చొప్పున సామాన్య వడ్డీతోసహా, భూమి శిస్తు బకాయివలె లేక ఒక పబ్లిక్ *డిమాండ్‌వలె ప్రభుత్వము వసూలు చేయదగియుండును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద వసూలుచేసిన మొత్తము విషయములో, ఏ ఉత్తరువు క్రింద అట్టి మొత్తము చెల్లించవలసిన లేక డిపాజిటు చేయవలసిన బాధ్యత ఏర్పడినదో ఆ ఉత్తరువుననుసరించి వ్యవహరించవలెను.

(3) తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములోగాని కాంట్రాక్టులోగాని తద్విరుద్ధముగా ఏమి ఉన్నప్పటికిని, ఏ న్యాయస్థానము, ట్రిబ్యునలు లేక ఇతర ప్రాధికారిగాని, ఏదేని మొత్తమును ఉపపరిచ్ఛేదము (1) ననుసరించి భూమి శిస్తు బకాయివలె లేక ఒక పబ్లిక్ *డిమాండ్‌వలె వసూలుచేయుట నుండి ఏదేని ప్రభుత్వమును నిషేధించుచు లేక అవరోధించుచు ఎట్టి వ్యాదేశమును ఈయరాదు లేక ఎట్టి ఉత్తరువును చేయరాదు.

(4) ఏ ఉత్తరువుననుసరించి ఏదేని మొత్తమును ప్రభుత్వము ఉపపరిచ్ఛేదము (1) క్రింద భూమి శిస్తు బకాయివలె లేక ఒక పబ్లిక్ *డిమాండ్‌వలె వసూలు చేసినదో అట్టి ఏదేని ఉత్తరువును, ఏదేని సమర్థ న్యాయస్థానము, ఆకర్ణింపబడుటకు ప్రభుత్వమునకు యుక్తమైన అవకాశమునిచ్చిన పిమ్మట శాసనమాన్యతలేనిదిగా ప్రఖ్యానించినచో, ప్రభుత్వము తాను అట్లు వసూలుచేసిన మొత్తమును, వసూలుచేసిన తేదీ నుండి వాపసు చెల్లించు తేదీవరకు సాలీనా పదునైదు శాతము రేటుచొప్పున సామాన్య వడ్డీతోసహా, అది ఎవరి నుండి వసూలు చేసినారో ఆ వ్యక్తికి వాపసు చెల్లించవలెను.

*అధ్యర్థన.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము, "ప్రభుత్వము" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద సంబంధించిన ఉత్తరువును ఏ ప్రభుత్వము చేసినదో ఆ ప్రభుత్వ మనియు, అట్టి ఉత్తరువు ఏదేని ప్రభుత్వమునకు అధీనస్థుడైన ఎవరేని అధికారి లేక ప్రాధికారిచేసినయెడల, ఆ ప్రభుత్వమనియు అర్థము.

ప్రయత్నములు మరియు దుష్ప్రేరణ.

8. 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఏదేని ఉత్తరువును, ఉల్లంఘించుటకు ప్రయత్నించు, లేక దుష్ప్రేరణచేయు ఏ వ్యక్తియైనను ఆ ఉత్తరువును ఉల్లంఘించి నట్లు భావింపవలెను.

9. ఎవరేని వ్యక్తి-

అబద్ధము చెప్పుట.

(i) 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఏదేని ఉత్తరువు ద్వారా ఏదేని చెప్పవలెనని గాని ఏదైన సమాచారమును అందజేయవలెననిగాని అతనిని కోరినపుడు ఏదేని ముఖ్య విషయమును గూర్చి అబద్ధమైనట్టి మరియు అబద్ధమైనదని తనకు తెలిసియున్నట్టి, అట్టిదని విశ్వసించుటకు తనకు యుక్తమైన కారణమున్నట్టి, నిజమైనదని తాను విశ్వసించనట్టి దానిని దేనినైనను చెప్పినచో లేక అట్టి ఏదైన సమాచారమును అందజేయుచో; లేక

(ii) నిర్వహింపవలెనని లేక అందజేయవలెనని ఏదేని అట్టి ఉత్తరువు ద్వారా అతనిని కోరినట్టి ఏదేని పుస్తకము, లెక్క, రికార్డు, ప్రఖ్యానము, వివరణ లేక ఇతర దస్తావేజులో, పైన తెల్పిన దానిని దేనినైనను చెప్పుచో,

అతడు అయిదు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతో, లేక జుర్మానాతో, లేక ఈ రెండింటితో శిక్షింపదగియుండును.

కంపెనీలచే అపరాధములు.

10. (1) 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఉత్తరువును ఉల్లంఘించు వ్యక్తి ఒక కంపెనీ అయినచో, ఆ ఉల్లంఘన జరిగినప్పుడు, ఆ కంపెనీయొక్క వ్యాపార నిర్వహణ భారమునువహించి దానికై కంపెనీకి ఉత్తరదాయియైయుండిన ప్రతి వ్యక్తియు మరియు ఆ కంపెనీయు ఆ ఉల్లంఘనను చేసినట్లు భావింపవలెను. మరియు తదనుసారముగ చర్యలు జరుపబడి శిక్షింపబడుటకు లోనుకావలెను:

అయితే, అట్టి ఎవరేని వ్యక్తి, తనకు తెలియకుండ ఆ ఉల్లంఘన జరిగినట్లు లేక అట్టి ఉల్లంఘనను నివారించుటకు ఆగు జాగ్రత్త అంతయు తాను తీసుకొని నట్లు రుజువుచేసినచో ఈ ఉపపరిచ్ఛేదములో నున్నదేదియు అతనిని ఏ శిక్షకును పాత్రునిచేయదు.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టము క్రింది అపరాధము ఒక కంపెనీచేసియుండి ఆ అపరాధము ఆ కంపెనీయొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి, లేక ఇతర అధికారి సమ్మతితో లేక మౌనానుకూలతతో జరిగినదని లేక అతని నిర్లక్ష్యము వలన జరిగినదని రుజువైనయెడల, అట్టి డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడ ఆ అపరాధమును చేసినట్లు భావింపవలెను. మరియు తదనుసారముగ చర్యలు జరుపబడి, శిక్షింపబడుటకు పాత్రుడగును.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము,

(ఏ) "కంపెనీ" అనగా ఏదేని నిగమ నికాయము (బాడీకార్పోరేటు) అని అర్థము ఈ పదపరిధిలో ఫర్మ లేక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బీ) ఒక ఫర్మ్‌కు సంబంధించి "డైరెక్టరు" అనగా ఆ ఫర్మ్‌లోని భాగస్వామి అని అర్థము.

అపరాధములు సంజ్ఞేయములై యుండుట మరియు జామీను యోగ్యములై యుండుట.

10ఏ. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టము క్రింద శిక్షార్హమైన ప్రతియొక అపరాధము సంజ్ఞేయమైయుండును.

1974లో 2. ఈ చట్టము క్రింద దోషస్థాపన జరిగిన కంపెనీల పేరు వర్తక స్థలము మొదలగు వాటిని ప్రచురించుటకు న్యాయస్థానమునకు అధికారము.

10బీ. (1) ఈ చట్టము క్రింద ఏదేని కంపెనీపై దోషస్థాపన జరిగినయెడల, ఆ కంపెనీపై దోషస్థాపనచేయు న్యాయస్థానమునకు, ఆ కంపెనీ పేరును, వర్తక స్థలమును, ఉల్లంఘన స్వభావమును, ఆ కంపెనీపై అట్లు దోషస్థాపన జరిగినదను సంగతిని మరియు ఆ కేసు పరిస్థితులలో సముచితమైనవని న్యాయస్థానము భావించునట్టి ఇతర వివరములను కంపెనీ వ్యయముపై న్యాయస్థానము ఆదేశించునట్టి వార్తాపత్రికలలో లేక అట్టి ఇతర పద్ధతిలో ప్రచురింపజేయుటకు సమర్థత ఉండును.

(2) న్యాయస్థానపు ఉత్తరువులపై ఎట్టి అపీలు చేయకుండనే అపీలు చేయుటకుగల కాలావధి ముగియునంతవరకుగాని, అట్టి అపీలు చేయబడియుండి పరిష్కారమగునంతవరకుగాని ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏదియు ప్రచురించరాదు.

(3) ఉపపరిచ్ఛేదము (1) క్రింద దేనినైనను ప్రచురించుటకొరకైన వ్యయములు, న్యాయస్థానము విధించిన జుర్మానా అయియుండిన ఎట్లో అట్లే కంపెనీ నుండి వసూలు చేయదగియుండును.

విశదీకరణము:- ఈ పరిచ్ఛేదము నిమిత్తము, "కంపెనీ" అను పదము 10వ పరిచ్ఛేదమునకుగల విశదీకరణములోని ఖండము (ఏ)లో దానికి ఒసగిన అర్థమునే కలిగియుండును.

అపరాధిక మానసిక స్థితి.

10సీ. (1) ఈ చట్టము క్రింద ఏది అపరాధమగుటకు, నిందితుని మానసిక స్థితి ఆపరాధికమైయుండవలెనో అట్టి ఏదేని అపరాధమును గూర్చిన ఏ అభియోగములో నైనను అట్టి మానసిక స్థితి ఉండియున్నట్లు న్యాయస్థానము పురోభావన చేయవలెను; కాని ఆ అభియోగములో అపరాధముగా ఆరోపించిన కార్యము విషయమున నిందితుడు అట్టి మానసిక స్థితి తనకు లేకుండెనను సంగతిని తన ప్రతివాదములో రుజువు చేయవచ్చును.

విశదీకరణము:- ఈ పరిచ్ఛేదములో, "ఆపరాధిక మానసిక స్థితి" అను పదబంధ పరిధిలో ఉద్దేశము, ప్రేరక హేతువు, ఏదేని సంగతి తెలిసియుండుట మరియు ఏదేని సంగతిని విశ్వసించుట, లేక విశ్వసించుటకు కారణము ఉండుట చేరియుండును.

(2) ఈ పరిచ్ఛేదము నిమిత్తము అత్యధిక సంభావ్యతనుబట్టి ఏదేని సంగతి ఉన్నదని నిరూపించిన మాత్రముననే కాకుండ, యుక్తమైన సందేహము లేకుండ ఆ సంగతి ఉన్నదని న్యాయస్థానము విశ్వసించునపుడు మాత్రమే ఆ సంగతి, రుజువైనదని చెప్పనగును.

అపరాధముల సంజ్ఞానము. 1860లో 45.

11. భారత శిక్షా స్మృతి యొక్క 21వ పరిచ్ఛేదములో నిర్వచించినట్లు పబ్లికు సేవకుడు అయినట్టి వ్యక్తి లేక వ్యథితుడైన ఎవరేని వ్యక్తి లేక గుర్తింపుపొందిన ఏదేని వినియోగదారుల అసోసియేషను - అట్టి వ్యక్తి ఆ అసోసియేషను సభ్యుడైనను కాకున్నను సరే - ఈ చట్టము క్రింద శిక్షింపదగు ఏదేని అపరాధమగునట్టి సంగతులను, వ్రాతమూలకముగా రిపోర్టు చేసిన మీదట తప్ప ఏ న్యాయస్థానముగాని అట్టి అపరాధమును సంజ్ఞానము చేయరాదు.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదము మరియు పరిచ్ఛేదము 12ఏ నిమిత్తము, "గుర్తింపు పొందిన వినియోగదారుల అసోసియేషను" అనగా కంపెనీల చట్టము, 1956 (1956లో 1.) క్రింద గాని తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రింద గాని రిజిస్టరు చేసికొనిన స్వచ్ఛంద వినియోగదారుల అసోసియేషను అని అర్థము.

జుర్మానాను గూర్చిన ప్రత్యేక నిబంధన.

12. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 (1974లో 2.) యొక్క 29వ పరిచ్ఛేదములో ఏమి ఉన్నప్పటికిని, ఎవరేని మహానగర మేజిస్ట్రేటుగాని రాజ్యప్రభుత్వము నుండి ఈ విషయమున ప్రత్యేకముగా అధికారము పొందినట్టి మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటుగాని 3వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఏదేని ఉత్తరువును ఉల్లంఘించినందులకై దోషస్థాపన జరిగిన ఎవరేని వ్యక్తిపై అయిదు వేల రూపాయలకు మించిన జుర్మానా దండనోత్తరువు చేయుట శాసనసమ్మతమై యుండును.

సంక్షిప్త విచారణ జరుపు అధికారము.

12ఏ. ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఏ)లో నిర్దేశించిన ఆవశ్యక వస్తువు కానట్టి ఏదేని ఆవశ్యకవస్తువుయొక్క ఉత్పాదన, సరఫరా లేక పంపిణీ లేక దాని వ్యాపార వాణిజ్యములు మరియు ఇతర సంబద్ధ విషయముల హితము దృష్ట్యా, అట్టి ఆవశ్యకవస్తువుకు సంబంధించి 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఏదేని ఉత్తరువుయొక్క ఉల్లంఘనను సంక్షిప్తముగా విచారణ జరుపవలసిన పరిస్థితి ఏర్పడినదని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడినచో, కేంద్రప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఈ పరిచ్ఛేదము క్రింద సంక్షిప్త విచారణ జరుపుటకై అట్టి ఉత్తరువును ఒక ప్రత్యేకమైన ఉత్తరువని నిర్దిష్టపరచవచ్చును; అట్టి ప్రతియొక అధిసూచనను, జారీ చేసిన పిమ్మట సాధ్యమైనంత శీఘ్రముగా దానిని పార్లమెంటుయొక్క ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను.

"అయితే-

(ఏ) ఆవశ్యకవస్తువుల (సవరణ) చట్టము, 1971 ప్రారంభమైన తరువాత జారీచేసిన అట్టి ప్రతియొక అధిసూచనను, రాజపత్రములో ప్రచురించిన పిమ్మట రెండు సంవత్సరములు ముగియుటకు పూర్వమే దానిని రద్దుచేసిననే తప్ప, అట్టి రెండు సంవత్సరములు ముగిసిన మీదట ఆ అధిసూచన అమలులో నుండుట ఆగిపోవును;

(బీ) అట్టి ప్రారంభమునకు అవ్యవహిత పూర్వము అమలునందున్న అట్టి ప్రతియొక అధిసూచనను అట్టి ప్రారంభము తరువాత రెండు సంవత్సరములు ముగియుటకు పూర్వమే రద్దుచేసిననే తప్ప ఆ రెండు సంవత్సరములు ముగిసిన మీదట అది అమలులోనుండుట ఆగిపోవును:

అంతేకాక పై వినాయింపులో నున్నదేదియు, ఏదేని అట్టి అధిసూచనలో నిర్దిష్టపరచిన ప్రత్యేకమైన ఉత్తరువుయొక్క ఉల్లంఘనకు సంబంధించిన కేసుకు, ఆ అధిసూచన రద్దగుటకు లేక అమలులోనుండుట ఆగిపోవుటకు పూర్వమే, సంక్షిప్త విచారణ పద్ధతిలో చర్యలను ప్రారంభించియున్నచో, భంగము కలిగించదు మరియు ఆ కేసుకు ఈ పరిచ్ఛేదపు నిబంధనలు, ఆ అధిసూచన రద్దుకాకుండిన లేక అమలులో నుండుట ఆగిపోకుండిన ఎట్లో అట్లే వర్తించుట కొనసాగును.

(2) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో (1974లో 2.) ఏమి ఉన్నప్పటికిని,-

(ఏ) (i) నూలు లేక ఉన్ని బట్టల విషయములో; లేక

(ii) వంటనూనె గింజలు మరియు వంటనూనెలతో సహా ఆహార పదార్థముల విషయములో, లేక

(iii) ఓషధుల విషయములో

3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఉత్తరువుయొక్క ఉల్లంఘనకు సంబంధించిన మరియు

(బీ) ఏదేని ప్రత్యేకమైన ఉత్తరువు విషయములో ఉపపరిచ్ఛేదము (1) క్రింద జారీచేసిన ఏదేని అధిసూచన అమలులోనున్నయెడల, అట్టి ప్రత్యేకమైన ఉత్తరువుయొక్క ఉల్లంఘనకు సంబంధించిన

అపరాధములన్నింటిని రాజ్యప్రభుత్వముచే ఈ విషయమున ప్రత్యేకముగా అధికారముపొందిన మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు లేక మహానగర మేజిస్ట్రేటు సంక్షిప్త పద్ధతిలో విచారణ జరుపవలెను మరియు సదరు స్మృతిలోని 262 నుండి 265 వరకు గల (రెండింటిని కలిపి) పరిచ్ఛేదముల నిబంధనలు, వీలైనంత వరకు అట్టి విచారణకు వర్తించును:

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింద సంక్షిప్త విచారణలో ఏదేని దోషస్థాపన జరిగిన సందర్భములో మేజిస్ట్రేటు, ఒక సంవత్సరమునకు మించని కాలావధికి కారావాస దండనోత్తరువుచేయుట శాసనసమ్మతమైయుండును:

అంతేకాక, ఈ పరిచ్ఛేదము క్రింద సంక్షిప్త విచారణ ప్రారంభమునగాని, అది జరుగుచుండగాగాని, అది ఒక సంవత్సరమునకు మించిన కాలావధికి కారావాస దండనోత్తరువు చేయవలసినటువంటి కేసు అని లేక ఏదేని ఇతర కారణమువలన, ఆ కేసును సంక్షిప్తముగా విచారణ జరుపుట అవాంఛనీయమని మేజిస్ట్రేటుకు తోచినచో, మేజిస్ట్రేటు, పక్షకారులను ఆకర్ణించిన పిమ్మట, అట్లని ఉత్తరువును వ్రాసియుంచి, పరీక్షించిన సాక్షులనెవరినైనను ఆ తరువాత తిరిగి పిలిపించి, సదరు స్మృతిలో నిబంధించినరీతిలో ఆ కేసును ఆకర్ణించుటకు లేక పునరాకర్ణించుటకు ఉపక్రమించవలెను.

1974లో 2. (3) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో తద్విరుద్ధముగా ఏమి ఉన్నప్పటికిని, ఈ పరిచ్ఛేదము క్రింద సంక్షిప్తముగా విచారణ జరిగిన ఏదేని కేసులో మేజిస్ట్రేటు ఒక మాసమునకు మించని కారావాసమునకైు, లేక రెండు వేల రూపాయలకు మించని జుర్మానాకైు దండనోత్తరువు చేసినచో- అట్టి శిక్షకు అదనముగా ఆస్తి సమపహరణకొరకు ఏదేని ఉత్తరువునుగాని సదరు స్మృతియొక్క 452వ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువునుగాని చేసినను చేయకున్నను- దోషస్థాపన జరిగిన వ్యక్తిచే అపీలు ఏదియు ఉండదు. కాని మేజిస్ట్రేటు పైన చెప్పిన పరిమితులకు మించి ఏదేని దండనోత్తరువును చేసినయెడల అపీలు ఉండును.

(4) ప్రత్యేకమైన ఉత్తరువు కానట్టియు, ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఏ)లో నిర్దేశించినట్టి ఏదేని ఉత్తరువుయొక్క ఉల్లంఘనకు సంబంధించి, ఆవశ్యకవస్తువుల (సవరణ) చట్టము, 1974 యొక్క ప్రారంభమునకు అవ్యవహిత పూర్వము మేజిస్ట్రేటు సమక్షమున జరుగుచున్న కేసులు అన్నియు ప్రత్యేకమైన ఉత్తరువు విషయములో ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏదేని అధిసూచన జారీయైన యెడల, అట్టి ప్రత్యేకమైన ఉత్తరువుయొక్క ఉల్లంఘనకు సంబంధించి అట్టి అధిసూచన జారీచేసిన తేదీకి అవ్యవహిత పూర్వము మేజిస్ట్రేటు సమక్షమున జరుగుచున్న కేసులన్నియును, సందర్భానుసారముగా అట్టి ప్రారంభమునకు లేక సదరు తేదీకి పూర్వము సాక్షులనెవరిని పరీక్షించనిచో, ఈ పరిచ్ఛేదము క్రింద సంక్షిప్త పద్ధతిలో విచారణ జరుపవలెను; ఈ పరిచ్ఛేదము క్రింద సంక్షిప్త పద్ధతిలో దానిని విచారణ జరుపుటకు సమర్థతలేని మేజిస్ట్రేటు సమక్షమున ఏదేని అట్టి కేసు జరుగుచున్నచో, దానిని అందుకు సమర్థతగల మేజిస్ట్రేటుకు పంపించవలెను.

సివిలు న్యాయస్థానము వ్యాదేశములు మొదలగు వాటిని ఇచ్చుట.

12బీ. ఏ సివిలు న్యాయస్థానముగాని, కేంద్రప్రభుత్వము లేక ఏదేని రాజ్య ప్రభుత్వము, లేక తన అధికారిక హోదాలో ఎవరేని పట్టికు అధికారి ఈ చట్టము క్రింద గాని ఈ చట్టము క్రింద చేసిన ఏదేని ఉత్తరువు క్రింద గాని చేసిన లేక

చేసినట్లు తాత్పర్యమగు ఏదేని కార్యము విషయములో, వ్యాదేశము కొరకు లేక ఇతర పరిహారము కొరకు దరఖాస్తు పెట్టబడినదని అట్టి ప్రభుత్వమునకు లేక ఇతర పట్టికు అధికారికి, నోటీసు ఇచ్చిన పిమ్మటనే గాని, ఆ ప్రభుత్వముపై లేక పట్టికు అధికారిపై ఎట్టి వ్యాదేశమును ఈయరాదు లేక ఏదేని ఇతర పరిహారము కొరకై ఏదేని ఉత్తరువును చేయరాదు.

ఉత్తరువులను గూర్చి పురోభావన. 1872లో 1.

13. ఏదేని ఉత్తరువును, ఈ చట్టము ద్వారాగాని ఈ చట్టము క్రిందగాని ఒసగిన ఏదేని అధికారమును వినియోగించుచు ఎవరేని ప్రాధికారి చేసినట్లును, సంతకము చేసినట్లును తాత్పర్యమగునెడల, భారత సాక్ష్య చట్టము, 1872 యొక్క భావపరిధిలో అట్టి ఉత్తరువును ఆ ప్రాధికారి చేసినట్లు న్యాయస్థానము పురోభావన చేయవలెను.

కొన్ని కేసులలో రుజువుచేయు భారము.

14. శాసనసమ్మత ప్రాధికారము లేకుండగాని పర్మిటు, లైసెన్సు లేక ఇతర దస్తావేజు లేకుండగాని ఏదేని కార్యము చేయకూడదని లేక ఏదేని వస్తువును తన స్వాధీనమునందు కలిగియుండకూడదని ఎవరేని వ్యక్తిని నిషేధించుచు 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఏదేని ఉత్తరువును ఉల్లంఘించినందులకు ఆ వ్యక్తిపై అభియోగము తేబడినయెడల, తనకు అట్టి ప్రాధికారము, పర్మిటు, లైసెన్సు లేక ఇతర దస్తావేజు కలదని రుజువుచేయు భారము అతనిపై ఉండును.

చట్టము క్రింద గైకొనిన చర్యకు రక్షణ.

15. (1) 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఏదేని ఉత్తరువు ననుసరించి సద్భావముతో చేసిన లేక చేయుటకుద్దేశించిన దేనికొరకైనను ఏ వ్యక్తిపైగాని ఎట్టి దావా, అభియోగము లేక ఇతర శాసనిక చర్య ఉండదు.

(2) 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఏదేని ఉత్తరువు ననుసరించి సద్భావముతో చేసిన లేక చేయుటకుద్దేశించిన దేనివలననైనను వాటిల్లిన లేక వాటిల్లగల ఏదేని చెరుపుకై ప్రభుత్వముపై ఎట్టి దావాగాని, ఇతర శాసనిక చర్యగాని ఉండదు.

పట్టికు సేవకుల అభియోజనము

15ఏ. 3వ పరిచ్ఛేదము క్రింద చేసిన ఉత్తరువుననుసరించి పట్టికు సేవకుడైన ఎవరైన వ్యక్తి, తన కర్తవ్యమును నిర్వహించునపుడు లేక నిర్వహించినట్లు తాత్పర్యమగునపుడు అతడు చేసినట్లు చెప్పబడిన ఏదేని అపరాధమునకు నిందితుడైన యెడల–

(ఏ) సంఘ వ్యవహారములకు సంబంధించి నియోగించబడిన లేక సందర్భాను సారముగా, చేసినట్లు చెప్పబడిన అపరాధము జరిగిన సమయమున అట్లు నియోగించ బడియుండిన, వ్యక్తి విషయములో కేంద్రప్రభుత్వము యొక్క;

(బి) రాజ్య వ్యవహారములకు సంబంధించి నియోగించబడిన లేక సందర్భాను సారముగా, చేసినట్లు చెప్పబడిన అపరాధము జరిగిన సమయమున అట్లు నియోగించ బడియుండిన వ్యక్తి విషయములో రాజ్యప్రభుత్వము యొక్క;

పూర్వ మంజూరీతో తప్ప, ఏ న్యాయస్థానముగాని అట్టి అపరాధమును సంజ్ఞానము చేయరాదు.

రద్దులు మరియు వ్యావృత్తులు 1955లో 2.

16. (1) ఈ క్రింది శాసనములు ఇందు మూలముగా రద్దు చేయనైనవి:–

(ఏ) అవశ్యకవస్తువుల అధ్యాదేశము, 1955;

(బీ) ఏదేని ఆవశ్యకవస్తువుయొక్క ఉత్పాదనను, సరఫరాను మరియు పంపిణీని మరియు దాని వ్యాపార వాణిజ్యములను అదుపుచేయునంతమేరకు లేక అదుపు చేయుటకు ప్రాధికారమొసగునంతమేరకు, ఈ చట్ట ప్రారంభమునకు అవ్యవహిత పూర్వము ఏ రాజ్యములోనైనను అమలునందున్న ఏదేని ఇతర శాసనము.

(2) అట్లు రద్దు అయినప్పటికిని, ఇందుమూలముగా రద్దుచేయబడి ఈ చట్ట ప్రారంభమునకు అవ్యవహిత పూర్వము అమలునందున్నట్టి ఏదేని శాసనము క్రింద, ఏ ప్రాధికారియైనను చేసిన లేక చేసినట్లు భావించిన ఏదేని ఉత్తరువు ఈ చట్టము క్రింద అట్టి ఉత్తరువు చేయదగియున్నంతమేరకు, ఈ చట్టము క్రింద చేసినట్లు భావించబడి, అమలులోనుండుట కొనసాగును, తదనుసారము అట్టి ఏదేని ఉత్తరువు క్రింద చేసిన ఏదేని నియామకము, ఇచ్చిన ఏదేని లైసెన్సు లేక పర్మిటు లేక జారీచేసిన ఏదేని ఆదేశము అట్టి ప్రారంభమునకు అవ్యవహిత పూర్వము అమలులోనుండి, ఈ చట్టము క్రింద చేసిన ఏదేని నియామకము, ఇచ్చిన లైసెన్సు లేక పర్మిటు, లేక జారీచేసిన ఆదేశము ద్వారా రద్దుచేసియుండిననే తప్ప మరియు అంతవరకు తదనుసారము అమలులోనుండుట కొనసాగును.

(3) ఉపపరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలు, సాధారణ ఖండముల
1897లో 10. చట్టము, 1897 యొక్క 6వ పరిచ్ఛేదములోగల నిబంధనలకు భంగము కలిగించవు అవి ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన అధ్యాదేశము లేక ఇతర శాసనముయొక్క రద్దుకు కూడ ఆ అధ్యాదేశము లేక ఇతర శాసనము ఒక అనుశాసనము అయియుండిన ఎట్లో అట్లే వర్తించును: